www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

06.

nipuna
Every Wednesday Free Supplement

29 నవంబర్ 2023
పేజీలు 8

**భారత్-బంగ్లాదేశ్**

ఈశాన్య భారతదేశాన్ని బంగ్లాదేశ్‌తో కలిపే రైలు మార్గాన్ని ప్రధాని మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా వాజెద్ నవంబర్ 1న వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ అగర్తల-అఖౌరా రైల్వే ప్రాజెక్టు త్రిపురలోని నిశ్చింతపూర్, బంగ్లాదేశ్‌లోని గంగాసాగర్‌ను కలుపుతుంది. ఈ రైల్వే ప్రాజెక్టు వల్ల అగర్తల, కోల్‌కతా మధ్య దూరం 1600 కి.మీ. నుంచి 500 వరకు తగ్గుతుంది.

# అర్థవంత పదాల సముదాయం.. శైలి వైవిధ్యం.. వ్యవహారికం

## భాష నిర్వచనాలు

- బుద్ధిజీవుల అనుభవాల అభివ్యక్తియే భాష – ఇజ్జర్
- అనంతమైన వాక్యాల సముదాయం భాష – ఎం.ఎస్ బాక్/ ఎం.ఎస్. బాచ్
- భావ వ్యక్తీకరణలో వాక్యం ప్రధాన అంశం– బార్ అభిప్రాయం
- వివిధ భాషణ అలవాట్లతో కూడిన సంక్లిష్ట వ్యవస్థయే భాష – హాకెట్ (A Course in Modern Linguistics – హాకెట్ )
- పరిమిత సాధనాల్లో అపరిమితంగా వాడుక చేసేదే భాష – మాఘుడు
- భాష అంటే పదాలు, వాటి అర్థాలు అర్థవంతమైన పదాల సముదాయమే భాష -నిఘంటువుకారులు
- ప్రకృతి ప్రత్యయ పద నిరూపణయేభాష – వ్యాకరణకారులు
- ప్రకృతి అంటే పద మూలం/ ప్రాతిపదిక. ప్రాతిపదిక మీద చేరే రూపం ప్రత్యయం
- మనసులోని భావ పరంపరను ఎదుటివారికి ఏ పదాల ద్వారా ఏ వాక్యాల ద్వారా వ్యక్తప రుస్తామో ఆ పదాలు, ఆ వాక్యాలే భాష – రామచంద్ర వర్మ (హిందీ భాషా పండితుడు)
- భాష అనేది ప్రత్యేక నియమాల ఆధారంగా నిర్మించిన ప్రత్యేక వాక్యాల సముదాయం – నోమ్ చామ్‌స్కీ
- భాష అనేది ఒకే అంశానికి చెందిన లక్షణం కాదు సమాజంలో మానవ సంబంధాలు ఎంత క్లిష్టమైనవో అంతే సంక్లిష్టమైనటువంటి మానవీయ ప్రక్రియ భాష – ఎస్.వర్మ, ఎన్. కృష్ణస్వామి
- భాష అభివృద్ధి చెందుతున్న సమాజ అవసరాల కోసం ఏర్పడిన అలిఖిత చట్టాల రూపమే భాష – ప్రొఫెసర్ విట్నీ
- భాష మానవ మేధస్సును ప్రసరించే క్రాంతి – జె. ఎస్. మిల్




- సాంఘిక వ్యవస్థను బట్టి భాష మారుతుంది భాషకు వర్గ స్వరూపం ఉన్నదని విశ్లేషించిన వారు – ఎన్.వై. మోర్
- సైద్ధాంతికతకు చెందిన కళయే భాష – హెగెల్
- భాష వ్యక్తి ఆలోచనలకు. ఉద్వేగాలకు ఒక రూపాన్ని కల్పించి వాస్తవిక జ్ఞానాన్ని కలిగిస్తుంది – బెంజిమన్ వార్ఫ్
- మానవులు ఒకరికొకరు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి, పరస్పరం సహరించుకోవడానికి ఉపయోగించే యాదృచ్ఛిక ధ్వనుల సమూహమే భాష – సైమన్ పాటర్
- యాదృచ్ఛికమైన నిర్మాణ సౌష్టవంతో మానవ సమాజంలో భావ వినిమయానికి పరస్పరం సహకరించుకోవడానికి సంస్కృత పరివ్యాప్తికి ఉపయోగించే వాగ్రూప ధ్వని సంకేత సముదాయమే భాష – స్టర్ట్‌వర్ట్
- అలవోకగా ఉత్పన్నమయ్యే కంఠధ్వనుల సాధనాలతో కేవలం మానవ సంబంధమైన సహజేతర పద్ధతి ద్వారా మానవుని ఉద్రేకాలను, ఆలోచనలను, వాంఛలని తెలియజేసేదే భాష – ఎడ్వర్డ్ సఫైర్

19) మానవులు పరస్పరం తమ ఆలోచనలను యాదృచ్ఛిక నిర్మాణం కలిగిన వాగ్రూప ధ్వనుల ద్వారా వ్యక్తం చేయడానికి కలిగిన విధానమే భాష – జాన్.పి. హ్యూగ్స్

**భాషపట్ల విభిన్న వ్యక్తుల అభిప్రాయాలు**

- సామాన్య మానవుడు – భావ ప్రకటనకు సహాయం చేసేది భాష
- భాషోపాధ్యాయుడు – భావ వినిమయంలో మానవులకు అవరోధాలు లేకుండా చేసే సాధనం భాష
- సాహితివేత్త – కవితా సౌందర్యాన్ని దర్శించడానికి సహాయం చేసేదే భాష.
- మనస్తత్వ శాస్త్రవేత్త – మానవుని ప్రవర్తనలో పశుపక్ష్యాదుల ప్రవర్తనను వేరు చేసి చూపడానికి ఉపయోగపడే సాధనం భాష.
- మానవ శాస్త్రజ్ఞుడు – మానవ సంస్కృతి అధ్యయనానికి ఉపకరించే సాధనం భాష.
- మతప్రచారకుడు – ఉపదేశాలు ఇవ్వడానికి ఉపకరించే సాధనం భాష.
- చరిత్రకారుడు– శాసనాలను, రచనలను, చరిత్రను నిర్మించడానికి ఉపయోగపడే సాధనం భాష.
- వేదాంత– తాత్విక చర్చకు సహకరించేదే భాష
- సాంకేతిక శాస్త్రజ్ఞుడు – వాగ్రూపంలోగాని, అలిఖితరూపంలోగాని ఎదుటి వ్యక్తికి భావాన్ని అందించే శాసనం.
- సామాజిక శాస్త్రజ్ఞుడు – మానవుల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించేది భాష
- భాషా శాస్త్రజ్ఞుడు– భాషా విషయాలను వివేచన చేయడానికి ఉపకరించే సాధనం భాష.
- విద్యార్థి – ఎదుటివారి ఆలోచనలను, అభిప్రాయాలను చెప్పడానికి చేష్టలతోపాటు ఉపయోగపడే ధ్వనిరూపమే భాష.

1) **కవితా సౌందర్యాన్ని దర్శించడానికి సహాయం చేసేదే భాష ఇది ఎవరి అభిప్రాయం? (డి)**
ఎ) భాషోపాధ్యాయుడు
బి) వేదాంతి
సి) మనస్తత్వశాస్త్రవేత్త
డి) సాహితీవేత్త

2) **మానవుని ప్రవర్తనని పశుపక్ష్యాదుల ప్రవర్తన నుంచి వేరు చేసేదే భాష? (సి)**
ఎ) చరిత్రకారులు
బి) సాహితీవేత్త
సి) మనస్తత్వశాస్త్రవేత్త
డి) సామాజిక వేత్త

3. **తాత్విక చర్చకు ఉపయోగపడేదే భాష? (బి)**
ఎ) భాషా వేత్త
బి) వేదాంతి
సి) మనస్తత్వశాస్త్రవేత్త
డి) విద్యార్థి

4. **శాసనాలను, రచనలను, చరిత్రను పరిశోధన చేయడానికి ఉపయోగపడేదే భాష? (డి)**
ఎ) సాహితివేత్త
బి) సామాన్య మానవుడు
సి) మనస్తత్వశాస్త్రవేత్త
డి) చరిత్రకారుడు

5. **భాష వినిమయానికి అవరోధాలు లేకుండా సహాయపడే భాష? (డి)**
ఎ) విద్యార్థి
బి) సామాన్యమానవుడు
సి) వేదాంతి
డి) భాషోపాధ్యాయుడు

6. **వివిధ భాషణ అలవాట్లతో కూడిన సంక్లిష్ట వ్యవస్థయే భాష? (ఎ)**
ఎ) హాకెట్ బి) ఎం.ఎస్ బాచ్
సి) ఇజ్జర్ డి) స్టర్ట్‌వర్ట్

7. **ప్రత్యేయ నియమాలు ఆధారంగా రూపొందించిన ప్రత్యేక వాక్యాల సముదాయమే భాష? (సి)**
ఎ) హాకెట్ బి) సైమన్ పాటర్
సి) చామ్‌స్కీ డి) సఫైర్

8. **మానవులు పరస్పరం సహకరించడానికి భావ వినిమయానికి ఉపయోగపడే యాదృచ్ఛిక ధ్వనులు సమూహం భాష? (ఎ)**
ఎ) పాటర్ బి) సఫైర్
సి) స్టర్ట్‌వర్ట్ డి) ఇజ్జర్

9. **సైద్ధాంతికతకు సంబంధించిన కళయే భాష? (డి)**
ఎ) జె.ఎస్ మిల్ బి) విట్నీ
సి) స్టర్ట్‌వర్ట్ డి) హెగెల్

10. **పదాలు, వాటి అర్థాలు అర్థవంతమైన పదాల సముదాయమే భాష? (బి)**
ఎ) పదకర్తలు
బి) నిఘంటువుకారులు
సి) వ్యాకరణకారులు
డి) ఎస్.కె. వర్మ, ఎన్. కృష్ణస్వామి

## భాష - లక్షణాలు

భాషను బహుముఖ వ్యవస్థ అని పేర్కొన్నది–ఫిర్త్

1) **ద్వివిధ నిర్మాణం:** అక్షరాల కలయికతో పదాలు ఏర్పడతాయి. పదాలు కలయికతో వాక్యాలు ఏర్పడతాయి. వాక్యాలు కలయికతో మహావాక్యం ఏర్పడుతుంది.

2) **సృజనాత్మకత:** భాషలోని ఒక వాక్యం ఆధారంగా చేసుకొని అనేక వాక్యాలను తయారు చేసుకోవచ్చు.

**ఉదా:** ఇది ఒక పలక , ఇది ఒక గిలక

3) **వక్త, శ్రోత విపరిణామం:**
- భాషలో వక్త, శ్రోత ఉంటారు.
- కోతులు అరుపులో, తేనటీగల నృత్యంలో కనిపించే లక్షణం

4) **ప్రత్యేకత :** ప్రేరణకు ప్రతిక్రియ ఉంటుంది
- ప్రేరణకు ప్రతిక్రియ లేకపోతే ప్రత్యేకత ఉన్నట్లు అని అర్థం

5) **భాష పరిణామ శీలి:** భాషలో అనేక మార్పులు వస్తాయి. కాబట్టి భాషను పరిణామశీలిగా పిలుస్తారు.

6) **ప్రేరణ దూరత:** భూతకాలం, వర్తమాన కాలం, భవిష్యత్‌కాలం. ఈ మూడు కాలాల గురించి మాట్లాడుతాం కాబట్టి భాషకు ప్రేరణ దూరత ఉంది.

7) **సంస్కృతిక ప్రసరణ:** భాష ఒక తరం నుంచి మరొక తరానికి సంస్కృతిని చేరవేస్తుంది.

8) **భాష అర్థవంతం:**
అర్థవంతమైన పదం – పిల్లలు
అర్థరహిత పదం – ఉల్లపి

9) భాష యాదృచ్ఛికం : భాషలో ఒకసారి ఉపయోగించే పదం వేరొక సందర్భంలో వేరొక అర్థంలో ఉపయోగిస్తారు. అందుకే భాషలో పర్యాయపదాలు, నానార్థాలు ఏర్పడ్డాయి.

1. **భూత, వర్తమాన, భవిష్యత్ కాలాల గురించి మాట్లాడితే ఆ భాషకు ఉండే లక్షణం? (ఎ)**
ఎ) ప్రేరణ దూరత
బి) వక్త శ్రోత విపరిణామం
సి) సృజనాత్మకత డి) ప్రత్యేకత

2. **ప్రేరణకు ప్రతిక్రియ లేకపోవడం అనేది భాష ఏ లక్షణానికి సంబంధించింది? (సి)**
ఎ) సృజనాత్మకత
బి) ప్రేరణ దూరత
సి) ప్రత్యేకత డి) అర్థవంతం

3. **భాషా సంస్కృతిని ఒక తరం నుంచి వేరొక తరానికి ప్రసరణ చేసినట్లయితే ఆ భాషకు ఉండే లక్షణం? (బి)**
ఎ) పరిణామశీలి
బి) సంస్కృతిక ప్రసరణ
సి) ప్రత్యేకత డి) భాషా యాదృచ్ఛికం

**భాషరూపాలు**
1) గ్రాంధిక భాష
2) వ్యవహారిక భాష
3) మాండలిక భాష
4) ప్రామాణిక భాష

**గ్రాంథిక భాష:** గ్రంథాలు రాయడానికి ఉపయోగపడే భాష గ్రాంథిక భాష
- గ్రాంథిక భాషను కావ్యభాష, పండిత భాష, సాహిత్య భాష అని కూడా అంటారు.
- ప్రాచీన సాహిత్య భాష గ్రాంథిక భాష అన్నది బ్లూం ఫీల్డ్
- 11వ శతాబ్దం నుంచి 19వ శతాబ్దం వరకు గ్రంథాలు ఈ గ్రాంథిక భాషలో రాసేవారు.
- నన్నయ కాలం నుంచి చిన్నయసూరి కాలం వరకు ఈ గ్రాంథిక భాషను ఉపయోగించారు.

**గ్రాంథిక భాష లక్షణాలు**
1) గ్రాంథిక భాషపై సంస్కృత భాష ప్రభావం ఉంటుంది.
2) గ్రాంథిక భాష వ్యాకరణ బద్ధంగా ఉండే భాష
3) కాలాన్నిబట్టి మార్పులు ఆహ్వానించని భాష
4) భాషలో స్థిరత్వం ఉంటుంది
5) దీర్ఘసమాసాలతో కూడి ఉంటుంది
6) త్రికసంధి, యడాగమ సంధి, సరళాదేశ సంధి, గసడదవాదేశ సంధి– ఇలాంటి సంధి నియమాలు, సంధిపదాలు ఎక్కువగా ఉండే భాష
7) బిందుపూర్వక బకారంతో కూడిన పదాలు ఉంటాయి. **ఉదా:** పుష్పంబు
8) పండితులకు మాత్రమే అర్థమయ్యి పామరులకు అర్థంకాని భాష
9) 'ము' కారంతో కూడిన పదాలు ఉంటాయి.
10. మాట్లాడే భాషకు, రాసే భాషకు సంబంధం ఉండదు
11. లాలిత్యం, సౌకుమార్యం, మాధుర్యం గ్రాంథిక భాషలో ఉంటాయి.

**గ్రాంథిక భాష ఉపయోగాలు**
1) ఇతిహాసాలు, పురాణాలు అన్ని గ్రాంథిక భాషలో ఉన్నాయి.
2) ప్రాచీన సాహిత్యాన్ని అధ్యయనం చేయడానికి గ్రాంథిక భాష ఉపయోగపడుతుంది.
3) శైలి వైవిధ్యాన్ని తెలుసుకోవచ్చు

**వ్యవహారిక భాష**
- మాట్లాడే భాషకు రాసే భాషకు సంబంధం ఉంటుంది.

**మరోపేర్లు :** 1) ప్రజాభాష
2) జీవద్భాష
3) గ్రామ్యభాష
(గ్రాంథికభాషావాదులు అన్నారు)
- భాషలోని మార్పులను ఆహ్వానిస్తుంది. ప్రవాహంగా పిలుస్తారు.
- వ్యాకరణ నియమాలను పాటించని భాష వ్యవహారిక భాష
- పండితులకు, పామరులకు అందరికి అర్థమయ్యే భాష వ్యవహారిక భాష

**వ్యవహారిక భాషా ఉద్యమం (1910 మే):**
- వ్యవహారిక భాషా ఉద్యమాన్ని ప్రారంభించింది గిడుగు రామమూర్తి
- డైకాటమీ– సమాజం భాషాపరంగా విడిపోవడాన్ని డైకాటమీ అంటారు

**పూర్వయుగం :**
- 1730లో క్రైస్తవ వాఙ్మయం వ్యవహారిక భాషలో ఉపయోగించారు. బెంజిమన్ షుల్జ్– తెలుగు పుస్తకాలను అచ్చువేశారు (1746)
- కల్నల్ కాలిన్ మెకంజీ – కావలి బొర్రయ్య సహకారంతో కైఫియత్తు రచనలు చేశారు (1796 సం.లో)
- కైఫియత్తు– స్థానిక సమాచారం / స్థానిక చరిత్ర
- 1802లో మొదటిసారిగా బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటనను తెలుగులో విడుదల చేసింది. 1806లో మద్రాసులో మొదటిసారిగా తెలుగు ముద్రణాలయాన్ని ప్రారంభించారు .
- సి.పి.బ్రౌన్: స్థానిక చరిత్రలు అనే పేరుతో 64 సంపుటాలు రచించారు.
- కైఫియత్తులను సేకరించి ఈ సంపుటాలను రాశారు.
- 1813లో చార్టర్ చట్టం చేశారు. ఈ చట్టం ప్రకారం దేశీయ భాషల్లో రచనలు చేయాలి.
- 1840– సామినేని ముద్దు నరసింహ హితని సూచి గ్రంథం గ్రాంథిక భాషలోని శకటరేఫంను అర్థాను స్వారాన్ని గ్రంథాల్లో ఉపయోగించారు అని చెప్పాడు.
- 1895లో వేదం వెంకటరాయశాస్త్రి 'నాగానందం' అనే నాటకాన్ని రాశాడు. ఆ నాటకంలో పాత్రోచిత భాష (పాత్రలకు తగిన భాష రాశాడు.
- ఆ నాటకంలో వ్యభిచారి, దొంగ పాత్రలకు సంభాషణలు గ్రామ్యభాష అయిన వ్యవహారిక భాషలో రాశాడు.
- 1897లో గురజాడ కన్యాశుల్కం అనే గ్రంథాన్ని వ్యవహారిక భాషలో రాశాడు.
- 1901లో లార్డ్ కర్జన్ సిమ్లా సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లంలో ఉన్న ప్రముఖ గ్రంథాలను దేశీయ భాషలో రాయమని చెప్పాడు. అలాగే నిర్బంధంగా ప్రాథమిక విద్యను అమలు పరచాలన్నాడు.

**గణేష్**
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

